క్లుప్తంగా

చిల్లర రాజకీయాలకు కేరాఫ్ చింతమనేని



ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన కమ్ముల నాగేంద్ర

దెందులూరు: అలుగులగూడెం గ్రామానికి చెందిన కమ్ముల నాగేంద్ర బుధవారం ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. నాగేంద్రకు ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. నేను ఎప్పటికీ జగనన్న భక్తుడినని, వైఎస్సార్ సీపీ విధేయుడినేనని, ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి విజయానికి కృషి చేస్తానని నాగేంద్ర అన్నారు. చిల్లర రాజకీయాలకు కేరాఫ్‌గా చింతమనేని మారారని, వ్యక్తులను భయాందోళనకు గురి చేసి ఫొటోలు తీయించుకుంటే సరిపోదని, ప్రజల మనస్సుల్లో నిలవాలని ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి అన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు కామిరెడ్డి నాని, జిల్లా కమిటీ సభ్యుడు పోకల రాంబాబు, నాయకులు ఊదరగొండ చంద్రమౌళి, అలుగులగూడెం పార్టీ నాయకులు కమ్ముల రవి, కమ్ముల సర్వేశ్వరరావు ఉన్నారు.

ఎమ్మెల్యే కొఠారు పరామర్శ

పెదవేగి : కుటుంబంలో వ్యక్తిని కోల్పోవడం ఎవ్వరూ తీర్చలేని బాధ అని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. బుధవారం పెదవేగి మండలం భోగాపురంలో అబ్బదాసు ఏసు మరణించగా ఆయన భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే కొఠారు అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం పెదకడిమిలో చల్లగొళ్ళ రాధాకృష్ణ మరణించగా ఆయన భౌతిక కాయానికి నివాళులర్పించారు. విజయరాయికి చెందిన మాజీ సొసైటీ అధ్యక్షుడు ఈడుపుగంటి నాగభూషణం (సుందరయ్య) ఇటీవల మరణించగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసిన ఎమ్మెల్యే కొఠారు నివాళులర్పించారు. రాయన్నపాలెం గ్రామ పెద్ద తాళం వీర్రాజు ఇటీవల మరణించగా ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి బుధవారం వారి ఇంటికి వెళ్లి వీర్రాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

వైఎస్సార్ సీపీలో చేరిన జనసేన నాయకులు



కన్నబాబు సమక్షంలో పార్టీలో చేరిన జనసేన నాయకులు

గణపవరం: నిడమర్రు మండలం గుణపర్రు గ్రామానికి చెందిన పలువురు జనసేన నాయకులు బుధవారం వైఎస్సార్ సీపీలో చేరారు. వైఎస్సార్‌సీపీ నిడమర్రు మండల బాధ్యుడు, ఎమ్మెల్యే సోదరుడు పుప్పాల కన్నబాబు సమక్షంలో జనసేన గ్రామ కమిటీ అధ్యక్షుడు పట్టపు నాగాంజనేయులుతో పాటు పలువురు కార్యకర్తలు వైఎస్సార్ సీపీలో చేరారు. వారికి కన్నబాబు పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. గ్రామ వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు గాది నాగేశ్వరరావు, సర్పంచ్ కూనపరాజు వెంకట సత్యనారాయణ, మండల పార్టీ కన్వీనర్ సంకు సత్య కుమార్, నాడు అచ్చారావు, నిమ్మల బాబూరావు, పోలిశెట్టి రమేష్, మండ పోలయ్య, దెందుకూరి త్రిమూర్తిరాజు, నాయకులు కాకులపాటి సుబ్బారావు, పట్టపు వరప్రసాద్, పడాల రాంబాబు, చోడగిరి రామకృష్ణ, మాజీ సర్పంచ్ రాయుడు రాంబాబు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ ఎన్నిక ఏకగ్రీవం

భీమడోలు: స్థానిక కోర్టు పరిధిలో భీమడోలు బార్ అసోసియేషన్‌ను బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. భీమడోలు బార్ అసో సియేషన్ అధ్యక్షుడిగా కాలి నాగేశ్వరరావు ఎన్నికయ్యారు. భీమడోలు న్యాయవాది ఇంజేటి విజయ్ అచ్యుతం ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. ఉపాధ్యక్షుడిగా జీవీ ప్రసాదరావు, ప్రధాన కార్యదర్శిగా బి.రాంబాబు, కార్యదర్శిగా బి.లెనిన్, మహిళా ప్రతినిధిగా ఎల్.సుధారాణిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

వైభవంగా ఊరేగింపు

ఉంగుటూరు: ఉంగుటూరు గ్రామదేవత చల్లాలమ్మ వారిని బుధవారం సాలిపేట, బీసీ కాలనీలో ఊరేగించారు. ఇంటింటికీ అమ్మవారిని ఊరేగించడంతో మహిళలు పసుపు కుంకుమ సమర్పించి పూజలు చేశారు. మహిళా భక్తులు అమ్మవారికి చీరలు సమర్పించారు.

రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

భీమడోలు: సూరప్పగూడెం, పూళ్ల, ఆగడాల లంక విద్యుత్ ఉపకేంద్రాల పరిధిలో అత్యవసర పనులు చేపడుతున్నందున ఈనెల 12వ తేదీ శుక్రవారం ఉదయం 7 నుంచి 2 గంటలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏలూరు ఆపరేషన్లు ఈఈ నటరాజన్ తెలిపారు. భీమడోలు, సూరప్పగూడెం, కురెళ్లగూడెం, ఎంఎంపురం, దుద్దేపూడి, కోడూరుపాడు, లింగంపాడు, కోరుకల్లు, రత్నాపురం, భోగాపురం, వడ్డిగూడెం, లక్ష్మీపురం, ఆగడాలలంక, చెట్టున్నపాడు, మల్లవరానికి విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని తెలిపారు.

పేదల పక్షాన నిలిచే నాయకుడు వైఎస్ జగన్

- గ్రామాల్లో వైఎస్సార్ సీపీ శ్రేణుల పర్యటన
- వైఎస్సార్ సీపీ పథకాలపై ఇంటింటి ప్రచారం



పెదపాడు: కొత్తముప్పర్రులో ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



పెదపాడు: అప్పనవీడులో పథకాలను వివరిస్తున్న అప్పన ప్రసాద్



భీమడోలు: పాతూరులో పుప్పాల కార్తీక్, సర్పంచ్ వెజ్జు బాలాజీ ప్రచారం



గణపవరం: కొండేపాడులో ప్రచారం చేస్తున్న చినబాబు, నాయకులు

పెదపాడు: పేదల పక్షాన నిలిచే ఏకైక నాయకుడు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని దెందులూరు ఏఎంసీ చైర్మన్ అప్పనప్రసాద్, పెదపాడు సొసైటీ అధ్యక్షుడు అక్కినేని రాజశేఖర్ పేర్కొన్నారు. పెదపాడు మండలంలోని కొత్త ముప్పర్రు, అప్పనవీడు గ్రామాల్లో నేను సిద్ధం మాడిరు సిద్ధం కార్యక్రమం నిర్వహించారు. చంద్రబాబు హయాంలో పింఛన్లు ఇవ్వాలంటే అప్పటికే పొందుతున్న లబ్ధిదారుడు చనిపోతే వారి స్థానంలో మరొకరికి అవకాశం ఇచ్చేవారని, ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు సీఎం జగన్ అందిస్తున్నారని గుర్తు చేశారు. పెత్తందార్ల పక్షాన నిలబడేది చంద్రబాబు అని స్పష్టం చేశారు. రాబోయే ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని బలపర్చాల్సిన అవసరముందని చెప్పారు. ఫ్యాను గుర్తుపై ఓటు వేసి వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కోట గోవర్ధన్ ఎంపీటీసీ కర్రె అనీల్‌కుమార్, మాజీ సర్పంచ్ గూడా శ్యామలరాజు, గుర్రం మరియదాసు వనం సర్సింహమూర్తి, కోట నాగరాజు, గుర్రాల పూర్ణచంద్రరావు బడుగు బాలశౌరి, కోట గుర్నాప్రసాద్ పాల్గొన్నారు. అప్పనవీడులో నిర్వహించిన కార్యక్రమంలో వైఎస్ ఎంపీపీ అప్పన పద్మావతి, ఎంపీటీసీ బుద్ధే రామసీత, సర్పంచ్ చిన్నాల ఝాన్సీ పాల్గొన్నారు.

అభివృద్ధి అజెండాగా వైఎస్సార్ సీపీ పాలన

భీమడోలు: సూరప్పగూడెం పంచాయతీ శివారు పాతూరు గ్రామాల్లోని ప్రజలంతా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని ప్రజలంతా ఆశీర్వదించాలని కోరుతూ వైఎస్సార్ సీపీ శ్రేణులు బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గతమెన్నడూ లేని విధంగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ప్రతి గ్రామంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలను గడప గడపకూ అందించిందని అన్నారు. ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి ఎమ్మెల్యేగా వాసుబాబు, ఎంపీగా సునీల్ యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం గ్రామంలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మహిళలు నమాజ్ చేసుకునేందుకు భవనాన్ని నిర్మించాలని, గ్రామంలో రోడ్లు నిర్మించాలని కోరారు. ఈ గ్రామంలో రూ.2 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు పూర్తి చేసినట్టు నాయకులు తెలిపారు. మళ్లీ అధికారంలోకి రాగానే సమస్యలన్నింటినీ పరిష్కరించేందుకు కృషి చేస్తామని వారికి హామీ ఇచ్చారు. ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు సోదరుడు పుప్పాల కార్తీక్, సర్పంచ్ వెజ్జు బాలాజీ, ఏఎంసీ చైర్మన్ ఇంజేటి నీలిమజూనియర్‌తో పాటు నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేసారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు వెజ్జు అన్నవరం, నాయకులు ఎస్‌కే భాషా పాల్గొన్నారు.

కూటమి నేతలు చెప్పే కల్లబొల్లి హామీలు నమ్మవద్దు

గణపవరం: ఎన్ని అబద్ధాలాడైనా అధికారంలోకి రావాలని చూస్తున్న టీడీపీ, జనసేన కూటమి నాయకులు ప్రజలకు కల్లబొల్లి హామీలు ఇస్తున్నారని వైఎస్సార్ గణపవరం మండల బాధ్యుడు, ఎమ్మెల్యే వాసుబాబు సోదరుడు పుప్పాల చినబాబు అన్నారు. బుధవారం గణపవరం మండలం ఎస్.కొండేపాడులో వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం చేశారు. రాష్ట్రంలో వైఎస్ జగన్‌కు ప్రజలంతా అండగా నిలవాలని, నిజాయతీ పరుడైన ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబును మరోసారి గెలిపించాలని గణపవరం ఎంపీపీ అర్ధవరం రాము, మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ దండు రాము ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శీతాలం వీరలక్ష్మి, ఉపసర్పంచ్ శీతాలం పుల్లయ్యనాయుడు, ఎంపీటీసీ సభ్యుడు సత్యనారాయణ, జంపన రమేష్‌రాజు, ఐఎస్‌రాజు, గంగుమోలు సూరిబాబు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఎనికేపల్లిలో ప్రచారం

నిడమర్రులో: ఐదేళ్ల వైఎస్సార్ సీపీ పాలనలో మీకు మేలు కలిగితే ఆ పార్టీకి ఓటేసి, మళ్లీ అధికారంలోకి తీసుకురావాలని వైఎస్సార్ సీపీ నిడమర్రు మండల బాధ్యుడు పుప్పాల కన్నబాబు కోరారు. నిడమర్రు మండలం ఎనికేపల్లిలో బుధవారం రాత్రి ఆయన ఎమ్మెల్యే వాసుబాబుకు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. జెడ్పీటీసీ సభ్యుడు కోడే కాశీ, ఎంపీపీ ధనుకొండ ఆదిలక్ష్మి, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ సంకు సత్యకుమార్, మండల సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షుడు పుప్పాల మెహర్ కుమార్, పార్టీ గ్రామ బాధ్యుడు కిలారి రవిబాబు, మండల ఆర్‌బీకే ఛైర్మన్ పోలిశెట్టి రమేష్, మండల సచివాలయ కన్వీనర్ నాడు అచ్చారావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు గంధం సుబాష్, ఉపసర్పంచ్ సరిపల్లె త్యాగరాజు, నాయకులు పుప్పాలసాయి, ముత్యాలసాయి, సరిపల్లెరాజు పాల్గొన్నారు.

రక్షణ సువార్త మహోత్సవాల గోడ పత్రిక విడుదల



దెందులూరులో రక్షణ సువార్త మహోత్సవాల గోడ పత్రికను విడుదల చేసిన సిస్టర్ గ్రేస్ రాణి

దెందులూరు: దెందులూరు ఎరుషాలేమ్ ప్రేయర్ మినిస్ట్రీస్ రక్షణ సువార్త మహోత్సవాలు గోడ పత్రికలను బుధవారం దెందులూరులో సిస్టర్ గ్రేస్‌రాణి విడుదల చేశారు. దెందులూరు యందంవారిపేటలోని యాకోబు స్థలంలో ఈ నెల 17,18,19 తేదీల్లో సాయంత్రం 6.30 గంటలకు రక్షణ సువార్త మహోత్సవాలు నిర్వహించనున్నట్టు తెలిపారు. పాస్టర్ సునీల్ ప్రేమ్‌కుమార్, సిస్టర్ సుమలత, పాస్టర్ జాన్‌వెస్లీ వాఖ్య పరిచయం చేస్తారన్నారు. సమీప మండలాల్లో భక్తులు రక్షణ సువార్త మహోత్సవాలకు హాజరై దీవెనలు పొందాలని సిస్టర్ గ్రేస్ రాణి కోరారు.

వలంటీర్ల రాజీనామా



ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరికి రాజీనామా పత్రాలను చూపుతున్న వలంటీర్లు

పెదవేగి : దెందులూరు మండలం పోతునూరుకి చెందిన 20 మంది వలంటీర్లు స్వచ్ఛందంగా రాజీనామా చేశారు. అనంతరం వారంతా ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరిని పెదవేగి మండలం కొండలరావుపాలెం క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి మాట్లాడుతూ రాజీనామా చేసిన వలంటీర్లందరికీ తాము అండగా ఉన్నామని, జూన్ 4న మళ్లీ మన జగనన్న ప్రభుత్వం వచ్చాక అందరినీ విధుల్లోకి తీసుకుంటామని, ఎవరూ అధైర్యపడవద్దని భరోసానిచ్చారు.

రంజాన్ మాసం మత సామరస్యానికి ప్రతీక



వసంతవాడలో ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి



దిబ్బగూడెం-లక్ష్మీపురం మసీదులో ముస్లిం సోదరులకు పండ్లు పంపిణీ

ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి

పెదపాడు: రంజాన్ మాసం మత సామరస్యానికి ప్రతీక అని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి తెలిపారు. మండలంలోని వసంతవాడలో బుధవారం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి పాల్గొన్నారు. రంజాన్ ఉపవాస దీక్షను విరమించిన అనంతరం ముస్లింలకు ఇఫ్తార్ అందించారు. తొలుత ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకుని ఆప్యాయంగా పలకరించారు. ముస్లిం సోదరులతో కలిసి ఆయన ఇఫ్తార్ విందు స్వీకరించారు. అల్లా ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో వర్ధిల్లాలని కోరారు. ఈ సందర్భంగా ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతలపూడి నియోజకవర్గ సమన్వయకర్త ముదుగురు సూర్యనారాయణ, గోగుంట సొసైటీ అధ్యక్షుడు భావరాజు సత్యన్నారాయణ, స్థానిక నాయకులు సంబంగి శ్రావణ్‌కుమార్, ఉపసర్పంచ్ చిన్ని ఫణీంద్ర, తుమ్మల గోపాలకృష్ణ, ఇమామ్‌లు పాల్గొన్నారు.

ముస్లిం సోదరులకు పండ్ల పంపిణీ

పెదవేగి : ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి రాబోయే ఎన్నికల్లో విజయం సాధించి మంత్రి వర్గంలో స్థానం సంపాదించాలని కోరుకుంటూ బుధవారం రాత్రి దిబ్బగూడెం లక్ష్మీపురం మసీదులో వైఎస్సార్ సీపీ శ్రేణులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పవిత్రమైన రంజాన్ సందర్భంగా ముస్లిం సోదరులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు చిట్టిబొమ్మ జగదీష్, మేక వసంతరావు, ఇతర నాయకులు, యువత కలిసి ముస్లిం సోదరులకు పండ్లు, మిఠాయిలు పంచి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

విద్యార్థులు ఆంగ్ల భాషపై పట్టు సాధించాలి

గణపవరం: ఆంగ్లభాషాభివృద్ధికి విశేష సేవలందించిన రచయితలను విద్యార్థులు ఆదర్శంగా తీసుకుని ఆంగ్లభాషపై పట్టు పెంచుకోవాలని గణపవరం ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్ పి.నిర్మలకుమారి అన్నారు. బుధవారం స్థానిక కళాశాలలో ఆంగ్ల విభాగం ఆధ్వర్యంలో ప్రఖ్యాత భారతదేశ ఆంగ్ల రచయితలపై నిర్వహించిన సదస్సులో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మన దేశానికి చెందిన ప్రముఖ ఆంగ్ల రచయితలు రవీంద్రనాథ్ ఠాగూర్, విక్రమ్‌సేథ్, అరుంధతీరాయ్, ప్రేమ్‌చంద్, ఆర్‌కే నారాయణ్, కమలాదాస్, ఏకె రామానుజన్, సి.రాజాజీ, శశిదేశ్‌పాండే వంటి ప్రముఖుల రచనలు, వాటిలోని భావాలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. పోటీలో విజేతలకు బహుమతులు అందజేశారు. అధ్యాపకులు టి.అక్కిరాజు, స్వరూపరాణి, బాలమణికంఠ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ ప్రారంభం



కొవ్వలిలో పంటలను పరిశీలిస్తున్న వ్యవసాయ శాఖ జేడీ షేక్ హబీబ్ బాషా

దెందులూరు: అన్ని గ్రామాల్లో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ ప్రారంభమైందని వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ షేక్ హబీబ్ బాషా అన్నారు. బుధవారం మండలంలోని కొవ్వలిలో పంటలకు నీటి సరఫరా పరిస్థితిని ఆయన పరిశీలించారు. సమీప గ్రామ రైతులను కలిసి తాగునీరు సరఫరా, రైతుల అవసరాలు, విద్యుత్ సరఫరా వివరాలు అడిగి తెలుసుకున్నారు. కొవ్వలి, దెందులూరు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం ఆరబెట్టుకున్న కళ్లాలను పరిశీలించారు. అనంతరం వరి కోతలు చేస్తున్న పొలాలకు వెళ్లి రైతులతో మాట్లాడారు. దెందులూరు మండలంలో 16 ధాన్యం కొనుగోళ్ల కేంద్రాల్లో సిబ్బందిని నియమించామని తెలిపారు. అన్నారు. ఆయన వెంట జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ వై.సుబ్బారావు, దెందులూరు మండల వ్యవసాయ శాఖాధికారి గద్దె రమేష్ ఉన్నారు. అనంతరం కొవ్వలి సొసైటీలోకి వెళ్లి గోనె సంచుల నిల్వలను, వివరాలను, బ్యాంకు చైర్మన్ కొమ్మిన రాము, కార్యదర్శిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా రాష్ట్ర ప్రభుత్వం గోనె సంచులను సరఫరా చేస్తామని వివరించారు. ఆయన వెంట దెందులూరు మండల వ్యవసాయ శాఖ అధికారి గద్దె రమేష్, రైతులు ఉన్నారు.


తాగునీటి ప్రవాహానికి అడ్డంకులు సృష్టిస్తే కఠిన చర్యలు



మోటార్ కనెక్షన్లను తొలగించే పనులను పరిశీలిస్తున్న అధికారులు

భీమడోలు: గోదావరి నీటిని తరలించే ఆగడాలలంక ఛానల్ పరిధిలోని కొల్లేరు గ్రామాల ప్రజల తాగునీటికి అడ్డంకులు సృష్టిస్తున్న ఆక్వా చెరువుల మోటార్ల ఫ్యూజుల తొలగింపు కార్యక్రమానికి బుధవారం అధికారులు నడుం బిగించారు. ఛానల్ వెంబడి ఉన్న మోటార్లకు ఫ్యూజులు తొలగించి వాటిని విద్యుత్ శాఖ స్వాధీనం చేసుకున్నారు. నీరు కిందికి ప్రవహించే విధంగా ఛానల్‌లోని తూడు, నాచులను తొలగించే పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టారు. ఆగడాలలంక ఛానల్ పరిధిలో వరి సాగు లేనందున, తాగునీటి అవసరాల కోసం ఇరిగేషన్ అధికారులు వంతుల వారీ విధానంలో నీటిని విడుదల చేస్తున్నారు. ఇదే అవకాశంగా భావించిన ఆక్వా రైతులు ఆ నీటిని మంచినీటి చెరువులకు చేరనివ్వకుండా చెట్టున్నపాడు పంచాయతీ పరిధిలోని చెట్టున్నపాడు, మల్లవరం గ్రామాల్లో వారి ఆక్వా చెరువులకు మోటార్లతో తోడేసుకుంటున్నారు. దీనిపై ప్రజలు, పంచాయతీ పాలకులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో ఆయన స్పందించి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. భీమడోలు తహసీల్దార్ జి.వరహాలయ్య ఆధ్వర్యంలో డీఎల్‌పీవో చంద్రశేఖర్, ఎంపీడీవో టి.స్వర్ణలత, ఆర్‌డబ్ల్యూఎస్, అటవీశాఖ, విద్యుత్ శాఖల అధికారుల బృందం ఆగడాలలంక ఛానల్ వెంబడి కొల్లేరు గ్రామాలు లక్ష్మీపురం, ఆగడాలలంక, చెట్టున్నపాడు, మల్లవరంలో పర్యటించారు. ఆగడాలలంక ఛానల్‌కు ఇరువైపులా ఏర్పాటు చేసిన మోటార్ల ఇంజన్లు గుర్తించారు. ఆక్వా రైతులతో మాట్లాడి వెంటనే మోటార్లను తొలగించాలని సూచించారు. అక్రమంగా ఏర్పాటు చేసిన 23 మోటార్లకు సంబంధించిన 18 విద్యుత్ కనెక్షన్లను తొలగించారు. నిబంధనలు పాటించని ఆక్వా చెరువుల యాజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని రెవెన్యూ అధికారులు హెచ్చరించారు. కొల్లేరు శివారు ప్రాంతాలైన చెట్టున్నపాడు, మల్లవరం గ్రామాలకు నీటి ప్రవాహాన్ని పునరుద్ధరించేందుకు తూడు, నాచులను జేసీబీ సాయంతో తొలగించారు. ఈ కార్యక్రమంలో గ్రామకార్యదర్శి వెంకట్రావు, ఏఈలు రామరావు, రామస్వామి, గ్రామకార్యదర్శులు, వీఆర్వోలు పాల్గొన్నారు.

ఈవీఎంల పనితీరుపై అధికారులకు శిక్షణ



నారాయణపురంలో మాట్లాడుతున్న ఆర్డీవో

ఉంగుటూరు: ఈవీఎంల పనితీరు, వాటిని వినియోగించే విధానాలు, కంట్రోలు యూనిట్ (సీయు) తదితర యంత్రాల అనుసంధానం అంశాలపై ఎన్నికల అధికార్లకు ఆర్డీవో ఖాజావలి ఆధ్వర్యంలో శిక్షణనిచ్చారు. బుధవారం ఉంగుటూరు మండలం నారాయణపురంలో ఎన్నికల అధికార్లు, సహాయ అధికార్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో ఖాజావలి మాట్లాడుతూ యంత్రాల పనితీరును క్షుణ్ణంగా తెలుసుకోవాలని సూచించారు. పోలింగ్ రోజు ఎన్నికల సిబ్బందికి వచ్చే అనుమానాలను, సాంకేతికంగా తలెత్తే ఇబ్బందులను తీర్చాలని తెలిపారు. తహసీల్దార్లు వెంకటశివయ్య, వరహాలయ్య, పోసిబాబు, డీటీలు బొడ్డేపల్లి ప్రసాదు, పోతురాజు, మాస్టర్ ట్రైనర్ పెద్దిరాజు, మరో 14 మంది ట్రైనర్లు 75 మందికి శిక్షణ ఇచ్చారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

పెదవేగి : బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ, మహిళా సాధికారిక అధికారి కేపీవీఎల్ పద్మావతి, డీసీపీఓ డాక్టర్ సీహెచ్ సూర్య చక్రవేణి అన్నారు. బుధవారం పెదవేగి మండలంలోని పలు ప్రాంతాల్లో నిర్వహిస్తున్న బాల్య వివాహాలను అధికారులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్య వివాహాల నిర్మూలనకు చట్టపరమైన చర్యలు, శిక్షలపై తల్లిదండ్రులకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆడపిల్లలకు విద్యనందించి వారు ఉన్నత శిఖరాలు అధిరోహించేలా ప్రోత్సహించాలని సూచించారు. ఈ రెండు రోజుల్లోనే 12 బాల్యవివాహాలు నిలుపుదల చేశామని వారు తెలిపారు. బాల్య వివాహాల సమాచారం తెలిసిన వెంటనే 1098, లేదా 9491063810 నంబర్లకు ఫోన్ చేసి తెలియజేయాలన్నారు.

ఆటో యూనియన్ సేవలు అభినందనీయం

గణపవరం: వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడానికి గణపవరం ప్రసన్న ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గణపవరం ఎస్సై వి.వెంకటేశ్వరరావు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రసన్న ఆటో యూనియన్ ద్వారా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న కమిటీ సభ్యులను అభినందించారు. ఈకార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్షుడు కుసుమే సంజీవరావు, వెంకటేశ్వరరావు, అన్నాజీ, యోసోబు, దేవదాసు, కుటుంబరావు, శ్రీను, సత్యనారాయణ పాల్గొన్నారు.